అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలి

ప్రజాశక్తి - కడప : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు ప్రజలు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పాత పిజిఆర్ఎస్ సమావేశ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తోపాటు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయి స్వయంగా వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.

అధిక వర్షం.. పంటలకు నష్టం..!

- నీట మునిగిన పొలాలు
- 'ఉల్లి'కి పెద్ద దెబ్బ
- ఆందోళనలో రైతన్నలు
- ఉప్పొంగిన వాగులు వంకలు

చాపాడు : ఉత్సలవరం వద్ద నీట మునిగిన ఉల్లి పంట



ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం తెల్లవారుజాము నుంచి కురిసిన అధిక వర్షానికి వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. పంటలు నీట మునగడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా ఉల్లి పంట సాగు చేసిన రైతులు ధరలు లేక ఒకవైపు అల్లాడుతున్నారు. ప్రస్తుతం తిరిగి వర్షానికి నీట మునగడంతో ఉల్లి గడ్డలు మాత్రం పనికిరావని దిగాలు చెందుతున్నారు. వారం రోజుల నుంచి మినుము, వేరుశనగ, మొక్కజొన్న వంటి ఆరుతడి పంటలు సాగు చేసిన రైతుల పంటల పొలాల్లో నీరు అధికంగా వచ్చి చేరిందని విత్తనాలు దెబ్బతింటాయని ఆందోళన చెందుతున్నారు. సోమవారం తెల్లవారుజాము నుండి పడిన వర్షం వల్ల మైదుకూరు మండల పరిధిలోని తిప్పిరెడ్డిపల్లె, గంజికుంట, ఉత్సలవరం, వనిపెంట, చాపాడు మండల పరిధిలోని ద్వారకానగరం, జడ్డిగారి కొట్టాలు గ్రామాల పరిధిలో వారం రోజులుగా సాగుచేసిన పంటలు నేలపాలయ్యాయి. సాగు ఖర్చులు పెరిగి వ్యవసాయం భారం అవుతుందని, దానికి తోడు ప్రకృతి వైపరీత్యాల వల్ల విత్తనాలు, ఎరువులు దెబ్బతింటుండడంతో అధిక భారం అవుతుందని రైతులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది ఉల్లి సాగు చేసిన రైతులు ధరలు లేక అల్లాడుతున్నారు. ప్రస్తుతం క్వింటా రూ.500 కు నామమాత్రంగా కొనుగోలు చేపడుతున్నారు. ప్రస్తుతం వర్షం పడడంతో ఉల్లిగడ్డలను సేకరించే వారు కనిపించే పరిస్థితి లేదని రైతులు పేర్కొంటున్నారు. వర్షానికి దెబ్బతిన్న పంటలను గుర్తించి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

వేంపల్లె : అలిరెడ్డిపల్లె వద్ద నేలకొరిగిన వరి

నేలకొరిగిన వరి పంట

ప్రజాశక్తి-వేంపల్లె : సోమవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి వరి పంట నేలకొరిగింది. రైతులకు చాలా తీవ్ర నష్టం వాటిల్లింది. సోమవారం వేంపల్లె మండల వ్యాప్తంగా వర్షం పడింది. వెన్ను దశలో ఉన్న వరి పంట దెబ్బ తినింది. మండలంలోని పాపాఘ్ని నది పరివాహక ప్రాంతంలోని అలిరెడ్డిపల్లె, ఇడుపులపాయ, తూప, వీరన్నగట్టుపల్లె, కుమ్మరాంపల్లి, వేంపల్లె ప్రాంతాల్లో వరి పంటను రైతులు విస్తారంగా సాగు చేశారు. పంట చేతికి వచ్చే సమయంలో వర్షానికి పంట అంతా నెలవారిందని రైతులు వాపోతున్నారు. వర్షానికి దెబ్బతిన్న పంట నష్టాన్ని అంచనా వేసి బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

న్యాయం జరిగే వరకూ పోరాడుతాం

- 'యురేనియం' బాధితుల వెల్లడి
- టెయిలింగ్ పాండ్ వద్ద కెకె కొట్టాల గ్రామస్తుల ఆందోళన

టెయిలింగ్‌పాండ్ మెయిన్‌గేటు వద్ద ఆందోళన చేస్తున్న కెకె కొట్టాల గ్రామస్తులు

ప్రజాశక్తి - వేముల

మండల కేంద్రంలోని స్థానిక తుమ్మలపల్లి వద్ద యురేనియం కర్మాగారం నుంచి వెలువడే రసాయన వ్యర్థ పదార్థాలను శుద్ధి చేసి పైపు గొట్టాల ద్వారా కెకె కొట్టాల సమీపంలోని టెయిలింగ్ పాండ్‌లో నిల్వ చేసేవారు. దీనివల్ల కలుగుతున్న ఇబ్బందుల నుంచి తమకు న్యాయమైనా చేయండి లేకపోతే చంపండి అంటూ కెకె కొట్టాల గ్రామస్తులు సోమవారం సాయంత్రం టెయిలింగ్ పాండ్ మెయిన్ గేటు వద్ద పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మీడియాతో మాట్లాడుతూ టెయిలింగ్ పాండ్ నిర్మించినప్పుడు నుంచి తమ గ్రామానికి కష్టాలు మొదలయ్యాయని చెప్పారు. టెయిలింగ్ పాండ్‌ను నాసిరకంగా ఏర్పాటు చేయడంతో వ్యర్థాలన్నీ భూమిలోకి ఇంకుతున్నాయని, ఇలా ఇంకిపోవడం వల్ల తాగునీరు, చుట్టుపక్కల పొలాల సాగునీరు కలుషితమైందని పేర్కొన్నారు. టెయిలింగ్ పాండ్ నిర్వహణ సరిగ్గా లేకపోవడంతో వర్షాలు పడినప్పుడల్లా టెయిలింగ్‌పాండ్ పొంగి నీరంతా పొలాల్లోకి వస్తుందని తద్వారా పంట పొలాలు సాగుకు పనికి రాకుండా పోతున్నాయని పేర్కొన్నారు. యురేనియం, రెవెన్యూ అధికారులకు ఎన్ని మార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని చెప్పారు. టెయిలింగ్ పాండ్ నుంచి వెలువడే దుమ్ము ధూళితో శ్వాసకోశ, చర్మ వ్యాధులు, గుండె సంబంధిత వ్యాధులు వస్తున్నాయని తమ కష్టాలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని వాపోయారు. ఇప్పటికే ఉన్న టెయిలింగ్ పాండ్ రెండుసార్లు ఎత్తు పెంచారని మరలా పెంచేందుకు యురేనియం అధికారులు సన్నాహాలు మొదలుపెట్టారని మాకు న్యాయం జరిగేంత వరకు టెయిలింగ్ పాండ్ ఎత్తు పనులను నిలిపివేయాలని తెగేసి చెప్పారు. ఒకవేళ టెయిలింగ్‌పాండు ఎత్తును పెంచడానికి ప్రయత్నించారో ఆత్మహత్య చేసుకోవడానికైనా వెనుకాడమని గ్రామస్తులు హెచ్చరించారు. మరోపక్క రెండో నూతన టెయిలింగ్ పాండ్ నిర్మాణం అంటూ వారం రోజులుగా సర్వే పేరుతో యురేనియం అధికారులు నాటకాలు ఆడుతున్నారని పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో నూతన టెయిలింగ్ పాండ్‌కు ఎన్ని ఎకరాలు తీసుకుంటున్నారు, ఎన్ని సర్వే నెంబర్లు, యజమానుల పేర్లు నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత పనులు ప్రారంభించాలని చెప్పారు. అలాగే భూ నిర్వాసితులకు ఉద్యోగాలు పరిహారం పునరావసం కల్పించిన తర్వాతే నూతన టెయిలింగ్ పాండ్ ను కానీ ప్రస్తుతం ఉన్న టెయిలింగ్ పాండ్ ఎత్తు పెంచుకునేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పారు. కానీ పై స్థాయి నుంచి ఒత్తిడి తెచ్చి ఇప్పుడు ఉన్న టెయిలింగ్ పాండ్ ఎత్తు పెంచేందుకు పోలీసుల సహాయంతో తమను అణిచివేయాలని చూస్తే తమ గ్రామానికి చావు తప్ప మరో మార్గం లేదని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఉన్న ఓపిక, ఓర్పు ఇక ఉండవని, మమ్మల్ని భయపెట్టి టెయిలింగ్ పాండ్ ఎత్తు పనులను ప్రారంభిస్తే గ్రామస్తులం మూకుమ్మడిగా సామూహిక ఆత్మహత్యలు చేసుకుంటామని తెగేసి చెప్పారు.

గండికోట నిర్వాసితులకు

న్యాయమైన పరిహారం, పునరావాసం

- కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి
- సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

ప్రజాశక్తి - కడప

గండికోట జలాశయ నిర్వాసిత గ్రామస్తులకు పునరావాసం కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని, న్యాయబద్ధమైన పరిహారం అందించేందుకు కృషి చేస్తుందని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్‌లో గండికోట జలాశయం ముంపు గ్రామస్తులకు పునరావసం, పరిహారం, మౌలిక సదుపాయాలు కల్పించే అంశమై జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, జెసి అదితి సింగ్, ఆర్‌డిఒ సాయిశ్రీతతో కలిసి గ్రామస్తులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గండికోట రిజర్వాయర్‌లో పూర్తిస్థాయిలో నీటిని నిల్వచేసి జిల్లాను సస్యశ్యామలం చేయడం చేశామని చెప్పారు. జిల్లాలో అన్ని రకాల నీటి అవసరాలను తీర్చే దిశగా ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా నీటి నిల్వ సామర్థ్యం పెంపుదల విషయంలో మరికొన్ని గ్రామాలు ముంపునకు గురి కావడంతో ఆయా గ్రామస్తులకు కూడా పరిహారం, పునరావాసం కల్పిస్తామని చెప్పారు. అందుకు సంబంధించి నివాస గృహాలను లబ్ధిదారులకు వారి పేరుతో ధృవీకరణ, రిజిస్ట్రేషన్ చేయించి అందించేందుకు తక్షణమే చర్యలు చేపడుతామన్నారు. గండికోట నిర్వాసిత గ్రామస్తులకు పునరావాసం, పరిహారం కల్పన విషయంలో 2019, 2023 వరకు కూడా చాలా వరకు పరిహారం ఒదించారని చెప్పారు. కొండాపురం నమండలంలోని ఇంకా 3 గ్రామాలకు పరిహారం అందాల్సి ఉందన్నారు. మొత్తం 22 గ్రామాల వరకు ముంపునకు గురయ్యాయని, వారందరికీ పరిహారం, పునరావాసం కూడా కల్పించామని చెప్పారు మొత్తం 26 పునరావాస గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ప్రకారం అందాల్సిన పరిహారం నిధులు, పునరావాస కల్పనలో భాగంగా పునరావాస గ్రామాల్లో మౌలిక సదుపాయాలను కల్పించడంలో పూర్తి స్థాయిలో పనులను చేపట్టాల్సి ఉందన్నారు. సామాజిక, ఆర్థిక సర్వే విషయంలో కూడా పూర్తిస్థాయిలో వివరాలు అందాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గండికోట పునరావాస గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, ఉద్యోగ ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టి సరిస్తోందన్నారు.

జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ గండికోట రిజర్వాయర్ కోసం భూములు, ఇళ్లను కోల్పోయిన నిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ వెన్నంటే ఉంటుందన్నారు. పునరావాస కాలనీల్లో అన్నిరకాల మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. రానున్న రోజుల్లో ఈ ప్రాంతంలో విస్తృతమైన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు అందేలా ప్రాజెక్టులు రానున్నాయన్నారు. అనంతరం ముంపు గ్రామాలకు సంబంధించిన సమస్యలపై ఆయా గ్రామస్తుల నుంచి కలెక్టర్, ఎమ్మెల్యే అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో రెవెన్యూ, ఇరిగేషన్ ఆర్ అండ్ బి, పిఆర్, హౌసింగ్ సంబంధిత శాఖల అధికారులు, నిర్వాసిత గ్రామస్తులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మేయర్‌కు వినతి పత్రం అందజేస్తున్న కార్మిక నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరపాలక సంస్థలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు అనుబంధం) నగర అధ్యక్షులు సుంకర రవి డిమాండ్ చేశారు. సోమవారం అడిషనల్ వర్కర్స్‌గా పని చేస్తున్న కార్మికులకు వేతనాల విషయం పై ఇన్‌ఛార్జి మేయర్ ముంతాజ్ బేగంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైర్డ్ అయిన ఆప్కాస్ పిహెచ్ వర్కర్స్, నాన్ పి హెచ్ వారిని అడిషనల్ వర్కర్లగా తీసుకున్నారని పేర్కొన్నారు. వేతనాలు అందక 5 నెలలు గడిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబ పోషణ దయనీయంగా మారిందని తెలిపారు. వెంటనే వారికి వేతనాలు ఇవ్వాలని, అడిషనల్ కార్మికులందరికీ రూ.18,500 వేతనం ఇవ్వాలని చెప్పారు. ఇంజినీరింగ్ కార్మికులకు రెస్ట్ రూమ్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పనిముట్ల గోడౌన్ ఏర్పాటు చేయాలని కోరారు. పర్మినెంట్ కార్మికులకు ప్రమోషన్ ఇవ్వాలని తెలిపారు. మేస్త్రీలకు హెల్త్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ ఇవ్వాలని చెప్పారు. కార్మిక సమస్యలు అంటే పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన ఆప్కాస్ ఉద్యోగులకు వారి కుటుంబంలో ఒకరికి రోస్టర్ పద్ధతి లేకుండా ఆప్కాస్ ఉద్యోగం ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. వర్కర్స్ నుంచి డ్రైవర్‌గా పనిచేస్తున్న వారిని ఆప్కాస్‌లో డ్రైవర్లుగా గుర్తించాలని పేర్కొన్నారు. ట్యాంకర్ డ్రైవర్స్‌కు శానిటేషన్ డ్రైవర్స్ సమానంగా రూ.24,500వేల వేతనం ఇవ్వాలని తెలిపారు. రిటైర్డ్ అయిన వారి కుటుంబంలో ఆప్కాస్ ఉద్యోగం ఇవ్వాలని చెప్పారు. అడిషనల్ కార్మికులకు కలెక్టర్ ఇచ్చిన సర్క్యులర్ ప్రకారం వేతనాలు ఇవ్వాలని పేర్కొన్నారు. స్టాండింగ్ కమిటీల తీర్మానం చేయాలని మేయర్‌కు విజ్ఞప్తి చేశారు. తిలక్ నగర్ శంకరాపురం అరుంధతి నగర్ మౌలిక సదుపాయాలు రోడ్లు, డ్రెయినేజీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. గత నెలలో జరిగిన మహాధర్నా ఆందోళన సందర్భంగా మీరిచ్చిన వాగ్దానాలన్నీ నెరవేర్చేలా చూడాలని, లేని పక్షంలో ఈ నెల 27న పోరుబాట పడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ డ్రైవర్ల కార్యదర్శి కిరణ్, నాగరాజు, దండు నరసింహ, పర్మనెంట్ కార్మికుల కార్యదర్శి శివ కొండయ్య పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న వ్య.కా.స నాయకులు

భూ సమస్యలు పరిష్కరించకపోతే

ఉద్యమం తప్పదు : వ్య.కా.స

ప్రజాశక్తి-కాశినాయన

మండలంలోని పేదలకు భూమి పంచకపోతే ఉద్యమం తప్పదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్ పేర్కొన్నారు సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల పేద ప్రజలు మాకు నాయనపల్లె పొలంలో భూమి పంపిణీ చేయాలని, లేకపోతే చేయకపోతే ఉద్యమం చేస్తామని తహశీల్దార్ వెంకటసుబ్బయ్యకు వినతి పత్రం సమర్పించారు అనంతరం అన్వేష్, సిపిఎం మండల కార్యదర్శి పోలయ్య మాట్లాడుతూ రెండు నెలల కిందట నాయన పల్లె పొలంలో సర్వేనెంబర్ 217.129 నెంబర్లలో ప్రభుత్వ భూమి పేదలకు పంపిణీ చేయాలని దాదాపు 400 దరఖాస్తులు ఇచ్చామన్నారు వాటిని ఇంతవరకు విచారణ చేపట్టడం కానీ, అర్హుల జాబితాను తయారు చేయడం కానీ ఏమాత్రం చర్య తీసుకోవడం లేదని తహశీల్దార్ నిర్లక్ష్యంగా ఉన్నారని, వెంటనే జాబితా తయారు చేసి సర్వేనెంబర్‌లోని భూమి పేదలకు పంచకపోతే వచ్చే సోమవారం నుండి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రిలే నిహారదీక్ష చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సుబ్బారావు వరి కుంట్ల నాయన పల్లె ఆకుల నారాయణ పల్లె ఇటుకలపాడు కొండరాజుపల్లె, పేదలు పాల్గొన్నారు.

సాయిబాబా స్కూల్లో ఘనంగా స్పెల్లోరేట్ సంబరాలు

ప్రజాశక్తి - కడప అర్బన్



అవార్డు అందుకుంటున్న విద్యార్థిని

నగరంలోని అక్కాయపల్లె సాయిబాబా స్కూల్లో ఘనంగా స్పెల్లో రేట్ కార్య క్రమం నిర్వహించారు. సోమ వారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీదేవి మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యా విధానంలో అనేక మార్పులు వస్తున్నాయని పేర్కొన్నారు. విద్యతో పాటు అన్ని విభాగాల్లో రాణించేలా విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమని తెలిపారు. విద్యార్థుల్లో భాషా నైపుణ్యం, స్పెల్లింగ్స్ అభివృద్ధి చేయడం ఈ వేదిక ముఖ్య లక్షణం అని చెప్పారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని పేర్కొన్నారు. విద్యాసంస్థల వైస్ చైర్మన్ ఎం.వి. సాయి సుధీర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి పెద్దలపట్ల గౌరవం చూపించాలని తెలిపారు. దేశ భవిష్యత్తుకు మంచి పునాదులు వేయాలని చెప్పారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మెమోంటోలు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఆకర్షించాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఫ్లొరెన్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అందరికీ స్ఫూర్తి... 'స్వచ్ఛ ఆంధ్రా పురస్కారాలు'

ప్రజాశక్తి - కడప

స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్వచ్ఛ ఆంధ్రా పురస్కారాలు ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని నింపాయని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సభా భవన్‌లో 'స్వచ్ఛ ఆంధ్ర పురస్కారాలు - 2025' ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి 3వ శనివారం చేపడుతున్న స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని విధిగా నిర్వహించడం ద్వారా జిల్లాలోని ప్రతి గ్రామం స్వచ్ఛతకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. దైనందిన మన జీవితంలో నిజమైన హీరోలు పారిశుధ్య కార్మికులే అని చెప్పారు. ముందుగా రెండు రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్న వారికి, 48 జిల్లా స్థాయి అవార్డులు అందుకున్న ప్రతి ఒక్కరికీ శుభాభివందనాలు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం అవార్డులకు ఎంపికైన వారికి జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను బహుకరించారు. కార్యక్రమలో ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి, జెసి అదితిసింగ్, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఎంపిడిఒలు,మున్సిపల్ కమిషనర్లు, ప్రజారోగ్య శాఖల అధికారులు, ఇంజనీర్లు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా 'సవేరా' పురస్కార ప్రదానోత్సవం

ప్రజాశక్తి-కడప అర్బన్ : ప్రసిద్ధ నాటక సంస్థ సవేరా ఆర్ట్స్ వ్యవస్థాపకులు ఆల్లూరి వెంకటయ్య స్మారక పురస్కార ప్రదానోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక నేక్ నామ్ ఖాన్ కళాక్షేత్రంలో భారత జాతీయ కళా సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ సంస్థ (ఇంటాక్), సవేరా ఆర్ట్స్, పోతుల చిన్న ఓబులరెడ్డి, కంచమ్మ, సరస్వతమ్మ మెమోరియల్ ట్రస్ట్, చాంద్ బి మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. నాటక రంగం నుంచి ప్రముఖ సినీ, రంగస్థల నటి డాక్టర్ జి.రత్నశ్రీ, లలిత కళల విభాగం నుంచి యోగి వేమన విశ్వవిద్యాలయం లలిత కళల విభాగం అధిపతి డాక్టర్ కోట మృత్యుంజయరావు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఇంటాక్ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్, కడప చాప్టర్ కన్వీనర్ లయన్ కె.చిన్నపరెడ్డి మాట్లాడుతూ సవేరా ఆర్ట్స్‌ను స్థాపించి ఆల్లూరి వెంకటయ్య మన తెలుగు నాటక ఖ్యాతిని జాతీయస్థాయిలో ఇనుమడింపజేశారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి 23 నంది అవార్డులను పొందడం ఆయన ప్రతిభా పాటవాలకు నిదర్శనమన్నారు. ముఖ్య అతిథి లయన్ పి.ఖాసింఖాన్ మాట్లాడుతూ తెలుగు నాటక రంగ చరిత్రలో సవేరా ఆర్ట్స్ ది ప్రత్యేక అధ్యాయం అన్నారు. ఎంతోమంది కళాకారులను తీర్చిదిద్ది వారిలోని ప్రతిభకు మెరుగులు అద్దిన ఘనత సవేరా ఆర్ట్స్ వెంకటయ్యకు దక్కుతుందన్నారు. పురస్కార గ్రహీతలు డాక్టర్ జి రత్నశ్రీ, డాక్టర్ కోటమృత్యుంజయరావు మాట్లాడుతూ ప్రతిష్టాత్మక ఆలూరి వెంకటయ్య స్మారక పురస్కారం అందుకోవడం తమ అదృష్టం అన్నారు. కూచిపూడి నృత్య పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం డాక్టర్ జి. రత్న శ్రీ చే చింతామణి, అలాగే సవేరా ఆర్ట్స్ ఆధ్వర్యంలో శ్రీరామపాదుకలు నాటక ప్రదర్శన అలరించాయి. పలువురు కళాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వికలాంగుల సమస్యలపై పోరాటం

- పోరాట సమితి అధ్యక్షులు గోవింద్ గణేష్

ప్రజాశక్తి-చెన్నూరు

రాయలసీమలోని వికలాంగుల సమస్యలపై దృష్టి పెట్టి పూర్తిస్థాయిలో వికలాంగుల సమస్యల మీద పోరాటం చేస్తానని రాయలసీమ వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు గోవిందు గణేష్ అన్నారు, రాష్ట్రంలో చాలామంది వికలాంగులకు అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. అర్హుళ్ళకు పింఛను, సదరం సర్టిఫికెట్ మంజూరులో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. మరొకసారి రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల మీద దయ ఉంచి వారికి అర్హత పరీక్ష నిర్వహించలని కోరారు.

సెక్యూరిటీ సూపర్‌వైజర్‌ను తొలగించడం అన్యాయం

ప్రజాశక్తి- కడప అర్బన్ : వైఎస్ఆర్ జిల్లాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న సెక్యూరిటీ సూపర్‌వైజర్‌ను విధులకు రావద్దని చెప్పడం సరైది కాదని, వారిని విధుల్లోకి తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్‌కి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, ఆప్కాస్ నాయకత్వం వినతి పత్రం అందజేశారు. జిల్లాలో 2019 నుంచి 2025 వరకు గురుకుల పాఠశాలలో సెక్యూరిటీ సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం సెక్యూరిటీ తొలగిస్తామని చెప్పడం, మౌఖికంగా రావద్దని చెప్పడం సరైంది కాదన్నారు. 7 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న సుక్యూరిటీని తీసేయడం అంటే వారి కుటుంబాలను రోడ్డుపాలు చేయడం తప్ప ఇంకోటి కాదని తెలిపారు. వారిని తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఆప్కాస్ రాష్ట్ర కార్యదర్శి వెంకటసుబ్బయ్య, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పవన్, రవి, సిఐటియు నగర అధ్యక్షులు చంద్రారెడ్డి, ఉదయ్, కళ్యాణ్, సెక్యూరిటీ సూపర్వైజర్స్ ఉన్నారు.

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి హేయం : సిపిఎం

ప్రజాశక్తి - కడప అర్బన్ : సనాతన ధర్మానికి అవమానం జరిగిందన్న పేరుతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్‌పై మతోన్మాద అడ్వకేట్ ఒకరు కోర్టులో అందరూ చూస్తుండగానే చెప్పు విసరటం దేశంలో నెలకొన్న దుస్థితికి అద్దం పడుతుందని సిపిఎం కడప నగర కార్యదర్శి రామమోహన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మోడీ పాలనలో మతోన్మాదులు అన్ని వ్యవస్థలను ఇప్పటి వరకు ధ్వంసం చేస్తూ వచ్చారని తెలిపారు. ఇప్పుడు బహిరంగంగా సనాతనధర్మ పరిరక్షణ పేరుతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పైనే చెప్పు విసరటం రాజ్యాంగానికి, దేశ ప్రజలకు అవమానమని పేర్కొన్నారు. ఇదే సనాతన ధర్మమా అని ప్రధానమంత్రి జాతికి దీనిపై జవాబు చెప్పాలని తెలిపారు. సనాతన ధర్మం పేరుతో ప్రచారం చేస్తున్న పవన్ కళ్యాణ్ దీన్ని బలపరుస్తారా, వ్యతిరేకిస్తారా ప్రజలకు సమాధానం చెప్పాలని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలే సనాతన ధర్మం అసలు రూపాన్ని వ్యక్తపరుస్తున్నదని తెలిపారు. కేవలం దళితుల నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన గవాయ్ లాంటి వారిని చూసి సహించలేక చేసిన అగ్రకుల మతోన్మాద చర్యను తమ పార్టీ ఖండిస్తుందని పేర్కొన్నారు. దోషులపై కఠిన చర్య తీసుకోవాలని తెలిపారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా సనాతన ధర్మ వాదుల్ని అరికట్టాలని పేర్కొన్నారు.

శ్రీకాళహస్తి బోర్డు మెంబర్‌గా పెనగలూరు హైమావతి

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

శ్రీకాళహస్తి ఆలయ బోర్డు సభ్యురాలుగా కడప నియోజకవర్గ, శంకరాపురానికి చెందిన మాజీ కార్పొరేటర్ పెనగలూరు హైమావతి నియమితులయ్యారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ట్రాన్స్ ఫార్మర్ శ్రీనివాసులు, ఆయన సతీమణి హైమావతి తెలుగు దేశం పార్టీ లో క్రియాశీలకంగా కొనసాగుతూ వస్తున్నారు. పార్టీ పట్ల అంకితభావం, పార్టీకి అందించిన సేవలను గుర్తించిన కూటమి ప్రభుత్వం హైమావతికి కాళహస్తి దేవస్థానం బోర్డు సభ్యురాలుగా అవకాశం కల్పించింది. ఆమెను నియామకం పట్ల అఖిల గాండ్ల ,తేలికుల సంక్షేమ సంఘం తరపున పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

డిజిటల్ బుక్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న బి.హెచ్.ఇలియాస్, నాయకులు

రెడ్‌బుక్ అరాచకాలను అడ్డుకునేందుకే డిజిటల్ బుక్

ప్రజాశక్తి - కడప

రెడ్ బుక్ అరాచకాలను అడ్డుకునేందుకే డిజిటల్ బుక్‌ను వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేశారని కడప నార్త్ జోన్ మండల అధ్యక్షులు బి.హెచ్ ఇలియాస్ అన్నారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు ఎవరైనా సరే టిడిపి కూటమి నాయకులతోనైనా, అధికారులతోనైనా ఇబ్బందులు పడుతుంటే వెంటనే డిజిటల్ బుక్‌లో వివరాలు రిజిస్టర్ చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సోమవారం డిజిటల్ బుక్ పోస్టర్‌ను నార్త్ జోన్ డివిజన్ కార్పొరేటర్లు, ఇన్‌ఛార్జులు కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్ బుక్ అరాచకాలు అడ్డుకునేందుకు డిజిటల్ బుక్ అని, కార్యకర్తల భద్రత ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం అని అన్నారు. కూటమి ప్రభుత్వంలో మీకు ఏదైనా అన్యాయం జరిగి ఉంటే మీరుకూడా మీ డిటైల్స్ డిజిటల్ బుక్‌లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు షంషీర్, అజ్మతుల్లా, ఆరిఫుల్లా, జీలాన్, నార్త్ జోన్ కమిటీ ప్రధాన కార్యదర్శి అల్తాఫ్, ఉపాధ్యక్షులు మహమ్మద్ గౌస్ (బాబు భాయి), సభ్యులు మహమ్మద్ అలీ, గౌస్, ఇమ్రాన్,సమీర్, ఖాదర్, రెహమాన్ పాల్గొన్నారు.

అన్ని మతాలు సమానం : డిసిసి

ప్రజాశక్తి - కడప

అన్ని మతాలను సమానంగా చూసే పార్టీ కాంగ్రెస్ పార్టీ ఒక్కటే అని డిసిసి అధ్యక్షులు ఎన్.డి.విజయ జ్యోతి అన్నారు. సోమవారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈనెల 15 వరకు సంతకాల సేకరణ ఉంటుందని తెలిపారు. ప్రజల నుంచి మంచి స్పందన రావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అందులో భాగంగా ఈనెల 10న ఎఐసిసి సెక్రెటరీ గణేష్ కుమార్ యాదవ్, సౌత్ జోన్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే మస్తాన్ వల్లి కడపకు వీచ్చేసి పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. తర్వాత ఓట్ చోరీ కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు. ప్రజల ఓటు హక్కును కాపాడటానికి కాంగ్రెస్ పోరాడుతోందని చెప్పారు. ఇది కులమతాలకు అతీతంగా ప్రజల క్షేమం కోసం పోరాడే పార్టీ అన్నారు. దళితవాడల్లో 5 వేల గుళ్లు కట్టిస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటనపై పిసిసి అధ్యక్షులు చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారని చెప్పారు. ఆలయాలు కట్టడానికి ముందు, దళితులకు కావాల్సిన ప్రాథమిక సౌకర్యాలైన ఇళ్లు, రోడ్లు, నీళ్లు, విద్యుత్తు, వైద్య సౌకర్యాలు కల్పించాలన్నదే షర్మిల ఉద్దేశమని చెప్పారు. ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ పథకాలు నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపించారు. రైతులకు గిట్టుబాటు ధరలు, రాయితీలు వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు.

చెరువులను తలపిస్తున్న వేంపల్లె, మైదుకూరు రోడ్లు

ప్రధాన రోడ్లు, వీధులు జలమయం - వాహనదారులు, ప్రయాణికులు, ప్రజలకు ఇక్కట్లు - అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోలేదని స్థానికుల ఆగ్రహం

మైదుకూరు టౌన్ : చెరువును తలపిస్తున్న మైదుకూరు ప్రధానవీధి

ప్రజాశక్తి - వేంపల్లె/మైదుకూరు టౌన్/చాపాడు

సోమవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి వేంపల్లె, మైదుకూరు పట్టణ రహదారులు చెరువులను తలపించాయి. ఆయా ప్రాంతాల పురవీధుల్లో వర్షపునీరు ఉధృతంగా ప్రవహించింది. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎటు వెళ్లాలో తెలియక ఆర్టీసీ బస్సులు, ప్రయివేట్ వాహనాలు, ఆటో, ద్విచక్రవాహనదారులు, పాదచారులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఎలా వెళితే ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని హడలిపోయారు. వేంపల్లె రహదారులు వాహనదారుల సహనాన్ని పరీక్షిస్తున్నాయి. మరోవైపు ఈ రహదారులపై ప్రయాణం వాహనదారులకు ప్రాణ సంకటంగా మారింది. ఏ రోడ్డు చూసినా ఏమున్నది గర్వకారణం.. రహదారులన్నీ గోతులమయం అన్న చందంగా తయారైంది. వేంపల్లెలోని కడప-పులివెందుల-రాయచోటి ప్రధాన రహదారితోపాటు గ్రామీణ రహదారులు కూడా ప్రమాదాలకు నిలయంగా మారాయి. వేంపల్లెలోని రోడ్లన్నీ పెద్దగొయ్యిగా మారడంతో చెరువులను తలపిస్తున్నాయి. వేంపల్లె గ్రామంలో గోతులతో ఉన్న రహదారులన్నీ చెరువులను తలపించాయి. పులివెందుల రోడ్లలో వెళ్లే ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలో ఒక మహిళ తన ద్విచక్ర వాహనంతో కింద పడి తీవ్ర అవస్థలను ఎదుర్కొంది. ఆర్‌అండ్‌బి అధికారులు, ప్రజాప్రతినిధులు, పాలక నాయకులుగానీ పట్టించుకోలేదని ప్రజలు వాపోతున్నారు.

వేంపల్లె : పులివెందుల రోడ్డులో గుంతల్లో నిలిచిన వర్షపు నీరు

లింగలదిన్నె వంకకు బ్రిడ్జి లేక ఇక్కట్లు

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)

మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని 22, 23 వార్డుల పరిధిలో వచ్చే గొల్లపల్లె, లింగలదిన్నె గ్రామాల మధ్య ఉన్న వంకపై బ్రిడ్జి లేక పరిస్థితి చాలా అధ్వానంగా ఉంది. సోమవారం తెల్లవారుజామున పడిన వర్షానికి అధిక నీటి ప్రవాహంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. లింగలదిన్నె వద్ద గోదేరు వంక ఉంది. ఎన్నో ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన బందరాళ్ల చప్టా మాత్రమే ఇప్పటికీ ఉంది. మైదుకూరు మున్సిపాలిటీ ఏర్పడి 13 ఏళ్లు పూర్తి కావస్తున్నా ఇప్పటికీ ఈ వంకపై హై లెవెల్ బ్రిడ్జి ఏర్పాటు కాలేదు. ఈ నేపథ్యంలో వర్షం వచ్చిన సందర్భంలో ఆయా గ్రామాల ప్రజలు నానా అవస్థలు

చాపాడు : సోమవారం పడిన వర్షానికి వంకకు దాటేందుకు ఇబ్బందులు పడుతున్న ప్రజలు

పడుతున్నారు. వర్షాకాలంలో మైదుకూరుకు చేరుకోవాలంటే పనిపెంట మీదుగా రావలసిన పరిస్థితి. సాధారణ రోజుల్లో కూడా వంకలో కొద్దిపాటి నీరు ప్రవహిస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారి వెంబడి వెంకటాపురం, గొల్లపల్లె, లింగాలదిన్నె, కోనాయపల్లె, ఉత్తలవరం, లెక్కలవారిపల్లె గ్రామాల ప్రజలు ప్రయాణిస్తుంటారు. వర్షాలు పడితే విద్యార్థులు చాలా అవస్థలు ఎదుర్కోవాల్సి ఉంది. మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఈ రెండు వార్డులకు సంబంధించి ప్రధాన సమస్య అయిన హై లెవెల్ బ్రిడ్జి త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మైదుకూరు టౌన్ : అధికార యంత్రాంగం నిర్లక్ష్యంతో మైదుకూరులోని శీలం నగర్, ప్రధాన రోడ్లు వర్షాకాలంలో చెరువులను తలపిస్తున్నాయి. పట్టణ ప్రజలపాటిల శాపంగా మారింది. భారీ వర్షాలు పడినప్పుడల్లా మైదుకూరు ప్రధాన వీధులు జలమయం అవుతున్నాయి. అయినా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టని వ్యవహరించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం

వేంపల్లె : మోటర్ బైక్‌లో వెళుతూ నీటి గుంతలో పడిపోయిన మహిళకు సాయం చేస్తున్న ఓ వ్యక్తి

చేస్తున్నారు. పట్టణంలోని మురుగు కాలువలు, వర్షపునీరు పోయే కాలువలు ఆక్రమణకు గురికావడమే ఇందుకు కారణమని పలువురు పేర్కొంటున్నారు. శీలం నగర్ ప్రాంతం పల్లపు ప్రాంతంలో ఉండడం, ప్రధాన కాలువలు ఆక్రమణకు గురికావడంతో వర్షపు నీరు పోయే మార్గం లేక వీధుల్లోకి, ఇళ్లల్లోకి చేరుతోంది. కొద్దిపాటి వర్షానికే ఇక్కడ వీధులు చెరువులను తలపిస్తున్నాయి. ఒకవేళ అతి భారీ వర్షాలు కురిస్తే శీలం నగర్ పూర్తిగా మునిగిపోయే ప్రమాదం ఉందని స్థానికులు భయాందోళనలు వెలిబుచ్చుతున్నారు. గతంలో ఎదురైన అనుభవాల దృష్ట్యా అధికారుల అలసత్వం వల్ల ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవించే ప్రమాదం ఉందని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా వర్షపునీరు పోయేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

మైదుకూరు : ప్రధాన రోడ్డులో పారుతున్న నీటిలో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

ఎన్‌జిఒ సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ఎన్‌జిఒ సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని ఆ సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దయ్య పేర్కొన్నారు. స్థానిక ఎన్‌జిఒ కార్యాలయంలో సోమవారం నూతనంగా ఎన్నికైన జిల్లా ఉపాధ్యక్షులు సిద్దయ్యకు ఎన్‌జిఒ సంఘ నాయకులు, సభ్యులు సన్మానం చేశారు. ఈ సందర్భంగా సిద్దయ్య మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు జిల్లా, రాష్ట్ర అధ్యక్షులకు, ఎన్జీవో సంఘ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తాలూకా అధ్యక్షుడు జగన్నాథరెడ్డి, సెక్రటరీ ప్రసాద్. సహాయ అధ్యక్షులు సుకుమార్, మాజీ అధ్యక్షులు గురుప్రసాద, సంఘ నాయకులు పాల్గొన్నారు.

పిరమిడ్ నగర్‌లో చెత్తను సేకరించాలి

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లెలోని పిరమిడ్ నగర్, చైతన్య పాఠశాల వీధిలో ప్రతిరోజూ చెత్తను సేకరించాలని ఎంపిటిసి భారతి సోమవారం పంచాయతీ అధికారులను ఒక ప్రకటనలో కోరారు. వేంపల్లెలోని పిరమిడ్ నగర్ వీధిలో కొన్ని రోజుల నుండి పారిశుధ్య కార్మికులు చెత్తను సేకరించకపోవడంతో ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చెత్తను తీసుకెళ్లాలని పంచాయతీ పారిశుధ్య కార్మికులను కోరితే.. పంచాయతీకి చెందిన రెండు ట్రాక్టర్లు కూడా ఒకటి పొడి చెత్త, మరొకటి తడిచెత్తకు వెళ్లాయాని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. వీధిలో ఉన్న ప్రజలు చెత్తను ఎక్కడ వేయాలని గొడవలు పడుతున్నారని వివరించారు. అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదన్నారు. ప్రధాన రహదారిలోనే చెత్తను సేకరిస్తున్నారని, ఆయా వీధిల్లోకి చెత్త ట్రాక్టరు పోవడంలేదన్నారు. పిరమిడ్ నగర్‌లో ప్రతి రోజూ చెత్తను తీసుకొని వెళ్లేలా అధికారులు ట్రాక్టర్‌ను పంపించాలని ఆమె కోరారు.

శివారెడ్డికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక ఉషాకిరణ్ ఉన్నత పాఠశాలలో 33ఏళ్లుగా గణిత ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కల్లూరు శివారెడ్డికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం లభించినట్లు ఆపాఠశాల కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి తెలిపారు. కల్లూరు శివారెడ్డికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం లభించడం పట్ల పాఠశాల యాజమాన్యం తరుపున అభినందనలు తెలిపారు. పాఠశాల ఆవరణంలో ఉత్తమ ఉపాధ్యాయుడు శివారెడ్డిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, జి.మదన్‌మోహన్‌రెడ్డి, చార్లెస్ పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు పెట్టుకోవాలి

ప్రజాశక్తి - వేంపల్లె

దేశం కోసం పోరాటం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. పెండ్లిమర్రి మండలం కొత్త గంగిరెడ్డిపల్లి గ్రామంలో గంగా భరత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర్య సమరయోధుడు నర్రెడ్డి పెద్ద గంగిరెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తులసిరెడ్డి మాట్లాడుతూ గాంధీజీ పిలుపుతో పెద్ద గంగిరెడ్డి స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నారని తెలిపారు. 6 నెలల పాటు దుర్భర జైలు జీవితాన్ని గడిపారన్నారు. దేహం కంటే దేశం మిన్న అని భావించిన గొప్ప దేశభక్తుడు పెద్ద గండిరెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో అడ్వకేట్ రాఘవరెడ్డి, శ్రీనివాసులు, కవి శివారెడ్డి, ప్రభాకర్, మునికుమార్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మాజీ జడ్పి వైస్‌చైర్మన్ లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.

ఉయ్యాలవాడకు చేదోడువాదోడుగా వడ్డెర ఓబన్న

బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసే సమయంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి చేదోడువాదోడుగా వడ్డెర ఓబన్న అనే స్వాతంత్ర్య సమర యోధుడు ఉన్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాగేంద్ర పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర, తెలుగు శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డెర ఓబన్న వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలుగు శాఖ అధ్యాపకురాలు డాక్టర్ నాగలక్ష్మిదేవి, డాక్టర్ మాధవరావు, ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దళితుల సమస్యలను పరిష్కరించాలని కేంద్ర మంత్రికి వినతి

ప్రజాశక్తి - చాపాడు

కడప జిల్లాలోని దళితుల సమస్యలను పరిష్కరించాలని కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి రాందాస్ అతివాలేను ఆర్‌పిఐ మైదుకూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి తీట్ల చిట్టిబాబు కోరారు. సోమవారం విజయవాడలో మంత్రిని కలిసి దళితుల సమస్యలను వివరించారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల నిధులను ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారని మంత్రి దృష్టికి తెచ్చారు. దళితులు అన్ని విధాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. అనంతరం మంత్రిని సన్మానించారు. కార్యక్రమంలో ఇట్టి కిరణ్‌కుమార్, ప్రసాద్, సునీల్, నరసింహులు పాల్గొన్నారు.

శనగలకు రాయితీ 25 శాతమే

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

శనగలకు రాయితీ 25 శాతం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందని వ్యవసాయాధికారులు తెలిపారు. క్వింటా ధర రూ.7,800 కాగా, ప్రభుత్వం 25 శాతం రాయితీగా రూ.1,950 పోనూ రైతులు రూ.5,850 చెల్లించి విత్తనాలు పొందవచ్చన్నారు. పులివెందుల నియోజకవర్గానికి 7,900 క్వింటాళ్లు మంజూరయ్యాయన్నారు. మండలాల వారీగా వేములకు 1,400, పులివెందులకు 500, తొండూరుకు 1,200, సింహాద్రిపురానికి 2,700, లింగాలకు 1,100 క్వింటాళు కేటాయించారన్నారు. భూమి పాస్ బుక్, ఆధార్ కార్డుతో సమీప రైతుసేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అధికారులు సూచించారు.

ద్విచక్రవాహనం, ఆటో ఢీ : ఇరువురికి గాయాలు

ప్రజాశక్తి - లింగాల

మండలంలోని కర్నపాపయ్యపల్లె సమీపంలో ఆటో, ద్విచక్ర వాహనం ఢీ కొనడంతో ఇరువురు గాయపడ్డారు. ఎఎస్‌ఐ శేషయ్య తెలిపిన వివరాల మేరకు.. అనంతపురం జిల్లా తిమ్మంపల్లికి చెందిన కేతిరెడ్డి యోగానందరెడ్డి, కుళ్లాయప్ప ద్విచక్రవాహనంలో పులివెందులకు వెళుతుండగా అదుపు తప్పిన ఆటో బైక్‌ను ఢీకొంది. యోగానందరెడ్డి కుడిచేయి విరగగా, కుళ్లాయప్ప కాలికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు చికిత్స నిమిత్తం పులివెందుల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తప్పు చేస్తే ఎవరినీ ఉపేక్షించేదిలేదు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

తప్పు చేస్తే ఎవరినీ ఉపేక్షించేదిలేదని, అన్నమయ్య జిల్లా ములకల చెరువు నకిలీ మద్యం సంబంధించి ఇరువురిని టిడిపి నుంచి సస్పెండ్ చేశారని, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. తన నివాసంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో 35 లక్షల మంది నకిలీ మద్యం తాగి రోగాల బారిన పడ్డారని తెలిపారు. కూటమి ప్రభుత్వం తప్పు చేసిన వారిని ఎవరినీ వదిలిపెట్టలేదన్నారు. నకిలీ మద్యం సంబంధించి ఆ నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి జయచంద్రారెడ్డి, మరో టిడిపి నాయకుడు సురేంద్ర నాయుడును పార్టీ నుంచి వెంటనే సస్పెండ్ చేశారన్నారు. గత ప్రభుత్వంలో వేల కోట్లు కుంభకోణం జరిగితే ఎవరిపైన కూడా చర్యలు తీసుకోలేదన్నారు. ఆ డబ్బును ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులకు పంపించారని విమర్శించారు. వైసిపి నాయకులు అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఎక్కడైనా నకిలీ మద్యం తయారు సమాచారం తెలిపితే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద గౌడ్, టిడిపి నాయకుడు రమణారెడ్డి పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులుగా మార్చాలని వినతి

పులివెందుల టౌన్ : సాంఘిక సంక్షేమ శాఖలో పనిచేస్తున్న తాత్కాలిక ఉపాధ్యాయులను కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా మార్చాలని ఆ శాఖ ఉద్యోగులు శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని కోరారు. సోమవారం ఆయన నివాసంలో కలిసి వారి ప్రధాన సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. ధరల పెరుగుదలకు అనుగుణంగా జీతాలు కూడా పెంచాలని కోరారు. ఇందుకు ఎమ్మెల్సీ స్పందిస్తూ సామాజిక సంక్షేమ రంగంలో ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలను అభినందించారు. సమస్యలు న్యాయబద్ధమైనవని వాటి పరిష్కారం కోసం సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళతానని తెలిపారు.

సిఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోండి

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : సిఎం సహాయ నిధిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి సూచించారు. సోమవారం తన కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 99 మంది లబ్ధిదారులకు రూ.49,49,044 చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఇవి సుధాకర్ రెడ్డి, వద్ది బాలుడు, ఘంటసాల వెంకటేశ్వర్లు, నూరి, కౌన్సిలర్ కమాల్ బాషా, సోమ బాలయ్య, లక్ష్మీపేట గురివిరెడ్డి, సానా వెంకట సుబ్బారెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, సిద్దయ్య, శ్రీనివాసుల రెడ్డి, పగిడాల సుబ్బారెడ్డి, ఇట్టే సునీల్ పాల్గొన్నారు.

రామాలయ భూమి పూజలో ఎమ్మెల్యే.. కల్లూరులో ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి అభ్యర్థన మేరకు రామాలయం దేవస్థానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.30 లక్షలు మంజూరు చేసింది. రామాలయ కమిటీ మెంబర్స్ గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు సోమవారం రామాలయ భూమి పూజలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. నాయకులు నంద్యాల ఆనంద్ భార్గవ్‌రెడ్డి, చల్లా రాజగోపాల్ యాదవ్, లింగాపురం ఎజిఆర్ బ్యాంకు చైర్మన్ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, అర్కటవేముల కృష్ణారెడ్డి, స్థానిక నాయకులు నిరంజన్‌రెడ్డి, నరసింహారావు, మునెయ్య, వెంకసుబ్బయ్య, వై.వెంకట సుబ్బయ్య, యు.శ్రీనివాసులు, కల్లూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

మద్దతు ధరతో వరి పంటను కొనుగోలు చేయాలి

- మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన వరి పంటను మద్దతు ధరతో కొనుగోలు చేయాలని మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎఒ శివశంకర్‌రెడ్డికి వరికి ఆయన రైతులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ వరికి ప్రభుత్వ మద్దతు ధర రూ.2,369 ఉండగా దళారులు 81 కిలోల వరి ధాన్యం బస్తా కేవలం రూ.1,340 కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. దళారులను కట్టిడి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లయ్ ద్వారా వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. గిట్టుబాటు ధర లేక రైతులు ఆందోళనలో ఉన్నారన్నారు. మరోవైపు చూస్తే దళారులు రైతులను దోపిడికీ గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలిరెడ్డిపల్లి, తూపల్లె, ఇడుపులపాయ, వీరన్నగట్టుపల్లె, కుమ్మరాంపల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. రైతుల సమస్యలను జిల్లా వ్యవసాయ, సివిల్ సప్లయ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు చంద్ర శేఖర్‌రెడ్డి, ఆదర్శ రైతులు వెంకటనారాయణరెడ్డి, శంకరయ్య, గంగాధర్, రైతులు పాల్గొన్నారు.

శ్రీరామ్ ఫైనాన్స్ సిబ్బంది వేధింపులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

పట్టణంలోని శ్రీరామ్ ఫైనాన్స్ సిబ్బంది బాకీదారులపై వేధింపు చర్యలకు పాల్పడుతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ డిమాండ్ చేశారు. ఆ మేరకు సోమవారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్‌డిఒ సాయిశ్రీకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ పట్టణంలోని శ్రీరామ్ ఫైనాన్స్ సిబ్బంది లోన్ రికవరీ సమయంలో తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ వేధింపులకు పాల్పడుతున్నారని వివరించారు. డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు ఎల్లయ్య, పట్టణ ఉపాధ్యక్షులు సుభహాన్ పాల్గొన్నారు.

ఆన్‌లైన్ పని భారాన్ని తగ్గించాలి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

మహిళా సంఘాలకు సంబంధించి ఆన్‌లైన్ పని భారాన్ని తగ్గించాలని విఓఏలు పులివెందుల ఏపిఓ గురురాజుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. స్థానిక డిఆర్‌డిఏ కార్యాలయంలో మండల పరిధిలోని వివోఏలతో కలిసి ఆయన వారి సమస్యలను వివరించారు. 5జీ మొబైలు లేకుండా ఆన్‌లైన్ చేయడానికి వీలు కాదని, మూడేళ్ల కాలపరిమితి సర్క్యులర్లను రద్దు చేయాలని కోరారు. సక్రమంగా నెలనెలా జీతాలు అందించాలని, ఇన్సెంటివ్ ఇవ్వాలని పేర్కొన్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తున్నారే తప్ప సమస్యలను పరిష్కరించలేదన్నారు. పని ఒత్తిడి పెంచి వేధిస్తున్నారని వివరించారు.

పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

జమ్మలమడుగు ప్రభుత్వ హాస్పిటల్‌లో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు, జిల్లా వ్యాప్తంగా ఉన్న శానిటేషన్ వర్కర్లకు పెండింగ్‌లో ఉన్న 3 నెలల వేతనాలు ఇవ్వాలని సిఐటియు పట్టణ ఉపాధ్యక్షుడు ఏ వినయ్‌కుమార్ కోరారు. సోమవారం ఆర్‌డిఒ కార్యాలయంలోని ఎఒ ఇక్బాల్‌బాషాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వినయ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉందన్నారు. జమ్మలమడుగు ప్రభుత్వ హాస్పిటల్లో శానిటేషన్ కార్మికులకు 3 నెలలు దాటి 4 నెలలు అవుతున్నా వేతనాలు రాకపోవడం అన్యాయమన్నారు. సబ్ కాంట్రాక్టర్ శరత్‌పై ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ హాస్పిటల్ శానిటేషన్ వర్కర్లు పాల్గొన్నారు.

త్వరలోనే చీనీ రైతుల సమస్య పరిష్కారం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

త్వరలోనే చీనీ రైతుల సమస్య పరిష్కారమవుతుందని పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ తెలిపారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యాలయానికి సోమవారం రైతులు తాళం వేశారు. అక్కడున్న అధికారులతో వాగ్వాదానికి దిగారు. విషయం తెలుసుకున్న అర్బన్ సిఐ సీతారాంరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ అక్కడికి చేరుకుని రైతులతో చర్చించారు. ఇనామ్ పద్ధతి ద్వారా చీనీ కాయల కొనుగోలు తీవ్ర నష్టం కలిగిస్తోందని రైతులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇందుకు స్పందించిన చైర్మన్ రైతులకు మేలు కలిగేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలిగినా వెంటనే తనకు తెలియజేయాలని ఆయన సూచించారు.

ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటా : ఎంపీ

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ప్రతి కార్యకర్తకూ అందుబాటులో ఉంటానని కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్‌రెడ్డి తెలిపారు. స్థానిక వైసిపి కార్యాలయంలో సోమవారం ఆయన ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి కార్యకర్తలు, నాయకులు వారి సమస్యలను ఎంపీ దృష్టికి తెచ్చారు. ఇందుకు ఎంపీ స్పందిస్తూ అందుబాటులో ఉంటూ మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. కార్యకర్తలు, నాయకులు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం : బిటెక్ రవి

ప్రజాశక్తి - లింగాల

ఆనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందిన కార్యకర్త కుటుంబ సభ్యులను టిడిపి పులివెందుల నియోజకవర్గం ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. మండల పరిధిలోని కోమన్నూతల కిరణ్‌కుమార్‌రెడ్డి నాలుగు నెలలుగా కేన్సర్ వ్యాధితో హైదరాబాద్ బసవతారకం కేన్సర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ.. పది రోజుల క్రితం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆయన కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వేంపల్లె మండల పరిశీలకుడు రఘునాథరెడ్డి, దేవిరెడ్డి సంజీవరెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

ఓటు విలువను కాపాడాలి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

దేశంలో ప్రజాస్వామ్యం బలపడాలంటే ఓటు విలువను కాపాడాలని జమ్మలమడుగు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి సింగం శివ మోహన్ రెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని ప్రకాష్ నగర్ కాలనీలో ఓటు దొంగ-గద్దె దిగు అనే నినాదంతో ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. వరప్రసాద్, శివారెడ్డి, జాన్, సుధాకర్, రాంబాబు, ప్రశాంత్ కుమార్, సురేష్ పాల్గొన్నారు.

ENDOWMENTS DEPARTMENT

SRI PEDDAMMA THALLI DEVATHA TEMPLE
Sannapalli, B.C.Colony (V), Khajipeta(M), Kadapa District
e-Procurement Tender
NIT.NO.P/COE/1072/2025 Dt:27-08-2025

E-Tenders are invited through the e-Procurement portal for **Re-construction of Temple.** Interested bidders may visit the official website **www.apeprocurement.gov.in** for detailed information, eligibility criteria, and submission guidelines.

- TRUSTEE
Jangiti Venkata Subbaiah Yadav,
Hyderabad. PH: +91 98490 82032.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE COURT, PRODDATUR

O.S.No. 367/2024

Kummetha Venkata Siva Reddy @ Kummitha Venkata Siva Reddy, S/o Kesava Reddy R/o Regadipalle Village, Mydukur Mandal, YSR Kadapa Dist. **...Plaintiff**

Vs

Juturu Surendra Babu, S/o Narayana Setty, R/o D.No.8/659, Upstairs, Giddangi Street, Proddatur Town, YSR Kadapa District. **...Defendant**

పబ్లిక్ నోటీస్

పై నెంబరు దావాలో ఒరిజినల్ ప్రామిసరి నోట్ రికవరి నిమిత్తం ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో వాది దావా దాఖలు చేసి ఉంటున్నారు. అట్టి దావా యందు ప్రతివాది అయిన నీకు ఏమైనా ఆక్షేపనలు ఉన్న ఎడల 03.12.2025వ తేదీన పగలు 10.30 ని॥లకు ఖుద్దున గాని, వకీలు ద్వారా గాని తెలుపుకొనవలెను. లేని ఎడల మీ పైన పరోక్షముగా ఎక్స్‌పార్టీగా తీర్మానింపబడును.

A. SUDARSHAN
Advocate,
PRODDATUR.

మహారాజశ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్, కడప

O.S.No. 896/2023

Canara Bank (Erstwhile Syndicate Bank), Represented by its Branch Manager, Main Branch-II, Kadapa City. **...వాది**

Vs

1. Jajala Anuradha, W/o J.Rama Murthy, Hindu, aged about 53 years, Housewife, resident of D.No.1/149-B, Alamkhanpalli Village, Kadapa City, YSR District-516 003.
2. The Managing Director, Andhra Pradesh Rajeev Swagruha Corporation Limited, #5-21, Hostel Road, Prasadampadu, Near Ford Showroom, Vijayawada-521108.

...2&3 వ ప్రతివాదులు

ప్రతివాదులకు సమన్లు

ఇందుమూలంగా మీకు తెలియజేయడమేమనగా, పై నెంబరు కేసు మీ హాజరు కొరకు 27.10.2025వ తేదీన ఉదయం గం.10.30ని.లకి పై తెలిపిన కోర్ట్ నందు వాయిదా ఉన్నది. కావున మీరు స్వయంగా గానీ, మీ తరపున వకీలు ద్వారా గానీ హాజరయ్యి, మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమునందు కేసు తీర్మానించబడును.

//By Order of the Court//
కె. వెంకటసుబ్బయ్య, B.A.,B.L.,
వాది తరపు న్యాయవాది, సెల్: 9704890225.

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, PRODDATUR

O.S.No. 154/2023

Narala Sudha Rani, W/o Narala Venkata Subba Reddy, aged about 57 years, Hindu, Business, Resident of bearing D.No.3/997, Y.M.R Colony, Opposite Sai Baba Temple, Proddatur Town, Kadapa District, Andhra Pradesh. **...Plaintiff**

Vs

Pallapothula Satyanarayana Setty, S/o Sreenivasula Setty, aged about 53 years, Hindu, Business, resident of bearing D.No.18/339, Seshugari Street, Proddatur Town and Mandal, YSR Kadapa District, Andhra Pradesh. **...Defendant**

SUMMONS

The plaintiff filed the suit against the defendant for recovery of the suit amount of Rs.7,95,437-00 (rupees seven lakhs Ninty Five thousand Four hundred Thirty Seven only) and stands for service of summons on 29-10-2025 at 10:30 A.M. The defendant is directed to appear before this Hon'ble Court on the said above date without fail, otherwise the matter will be decided against the defendant.

//By Order of Court//
P. RAMA GURAPPA
Advocate for the Plaintiff, PRODDATUR.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

O.S.No. 525/2022

Union Bank of India, rep represented by its Branch Manager, zinna Road Branch, Proddatur Town, Kadapa District. **...Plaintiff**

Vs

1. Barre Peddaiah, S/o Naarapuram, 56 years, Hindu, D.No.1/17, Pedda Pasupula Village, Peddamudiam Mandal, Kadapa District.
Sri Sainath ware house godowns by its Defendants 2 to 5 are godown partners/owners.
2. Bapathi Venkata Ramana Reddy, S/o Pedda Konda Reddy, 42 years, D.No.3/83, Peddapasupula Village, Peddamudiam Mandal, Kadapa Dist.
3. Bapathi Shamala Devi, W/o Venkata Ramana Reddy, 40 years, Godown Proprietor, D.No.3/83, Peddapasupula Village, Peddamudiam Mandal, Kadapa Dist.
4. Bapathi Venkateswara Reddy, S/o Pedda Konda Reddy, 47 years, D.No.3/83, Peddapasupu la Village, Peddamudiam Mandal, Kadapa Dist.
5. Bapathi Narayana Reddy, S/o Chinna Konda Reddy, 45 years, residing Peddapasupula Village, Peddamudiam Mandal, Kadapa Dist.

...Defendants

దావా సమను

పై నెంబరు దావాను ప్రతివాదులు పైన దావా రికవరీకి గాను దావా దాఖలు చేయడమైనది. దావాలోని ప్రతివాదులు 1to5 అయిన మీరు పై కోర్టులో 14.10.2025వ తేదిన ఉదయం 10.30 ని॥లకు మీరు గాని మీ తరపున వకీలు గారు కానీ హాజరు కావలెను. అట్లు హాజరు కానంతట మీపైన పరోక్షంగా తీర్మాణించబడును.

వాయిదా తేది: 14.10.2025.

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు//
మెట్టుపల్లి సుధాకర్ రెడ్డి
అడ్వకేట్, ప్రొద్దుటూరు.
సెల్: 9849226642.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

O.S.No. 541/2022

Union Bank of India, rep represented by its Branch Manager, zinna Road Branch, Proddatur Town, Kadapa District. **...Plaintiff**

Vs

1. Kondepalli Subbarayudu, S/o Kullayappa, 59 years, Hindu, D.No.18/50, Kapu Street, Jammalamadugu Town, Kadapa District.
Sri Sainath ware house godowns by its Defendants 2 to 5 are godown partners/owners.
2. Bapathi Venkata Ramana Reddy, S/o Pedda Konda Reddy, 42 years, D.No.3/83, Peddapasupula Village, Peddamudiam Mandal, Kadapa Dist.
3. Bapathi Shamala Devi, W/o Venkata Ramana Reddy, 40 years, Godown Proprietor, D.No.3/83, Peddapasupula Village, Peddamudiam Mandal, Kadapa Dist.
4. Bapathi Venkateswara Reddy, S/o Pedda Konda Reddy, 47 years, D.No.3/83, Peddapasupu la Village, Peddamudiam Mandal, Kadapa Dist.
5. Bapathi Narayana Reddy, S/o Chinna Konda Reddy, 45 years, residing Peddapasupula Village, Peddamudiam Mandal, Kadapa Dist.

...Defendants

దావా సమను

పై నెంబరు దావాను ప్రతివాదులు పైన దావా రికవరీకి గాను దావా దాఖలు చేయడమైనది. దావాలోని ప్రతివాదులు 1to5 అయిన మీరు పై కోర్టులో 22.10.2025వ తేదిన ఉదయం 10.30 ని॥లకు మీరు గాని మీ తరపున వకీలు గారు కానీ హాజరు కావలెను. అట్లు హాజరు కానంతట మీపైన పరోక్షంగా తీర్మాణించబడును.

వాయిదా తేది: 22.10.2025.

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు//
మెట్టుపల్లి సుధాకర్ రెడ్డి
అడ్వకేట్, ప్రొద్దుటూరు.
సెల్: 9849226642.

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, PRODDATUR

I.A.No. 619/2023

O.S.No. 154/2023

Narala Sudha Rani, W/o Narala Venkata Subba Reddy, aged about 57 years, Hindu, Business, Resident of bearing D.No.3/997, Y.M.R Colony, Opposite Sai Baba Temple, Proddatur Town, Kadapa District, Andhra Pradesh. **...Petitioner/Plaintiff**

Vs

Pallapothula Satyanarayana Setty, S/o Sreenivasula Setty, aged about 53 years, Hindu, Business, resident of bearing D.No.18/339, Seshugari Street, Proddatur Town and Mandal, YSR Kadapa District, Andhra Pradesh. **...Respondent/Defendant**

NOTICE

The plaintiff filed the suit along with for attachment before judgement petition over schedule property against the respondent/defendant for recovery of the suit amount of Rs.7,95,437-00 (rupees seven lakhs Ninty Five thousand Four hundred Thirty Seven only) and stands for service of notice on 29-10-2025 at 10:30 A.M. The respondent/defendant is directed to appear before this Hon'ble Court on the said above date without fail, otherwise the matter will be decided against the respondent/defendant.

SCHEDULE

House situated in ysr kadapa district of proddatur sub-district of proddatur sub-division, proddatur town, proddatur municipality, rangaiah satram street(seshugari street), door number 18/339 of house in survey number 522 of proddatur village fields an extent of 84 square yards constructed 900 square feet bounded as follows:-
East:House of K.Gurramma, West :Sandu Rasta, North : House of M.Subbarayudu, South:Road
Within these measurements east to west 18 feet or 5.484 meters, north to south 42 feet or 12.796 meters with all easementary rights.
Market value of property:Rs.20,00,000/-

//By Order of Court//
P. RAMA GURAPPA
Advocate for the Petitioner, PRODDATUR.